# ముమ్మాటికీ పంట విరామమే

## ➠ అఖిలపక్షం నాయకుల వెల్లడి

**నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే:** వరి పంటకు ఇచ్చింది విరామమే. పంట మార్పిడి కానేకాదని అఃలపక్షం రైతు సంఘాలు ప్రకటించాయి. కొంత మంది ప్రభుత్వ ప్రతినిధులు పంటమార్పిడిగా ముఖ్యమంత్రికి వివరించడాన్ని వారు ఖండించారు. నంద్యాలలో శనివారం అఃలపక్షం రైతు సంఘాల సమావేశం జరిగింది. వరి ఉత్తత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వై.ఎన్.రెడ్డి అధ్యక్షతన జరగిన సమావేశానికి కల్లూరి రామలింగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సమాఖ్య కార్యదర్శి బొజ్జా దశరథరామిరెడ్డి భారతీయ కిసాన్‌సంఘ్ అధ్యక్షుడు ఏర్వా రామచంద్రారెడ్డి, కార్యదర్శి పిచ్చయ్య యాదవ్, నంది రైతు సమాఖ్య అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాయలసీమ రైతుసంఘం అధ్యక్షులు జ్యోతిర్మయి, ఎ.పి రైతు సంఘం(సి.పి.ఐ) నాయకులు జగన్నాధం, ఎ.పి.రైతు సంఘంనాయకులు రమేష్‌కుమార్ కంది, పత్తి ఉత్పత్తిదారుల సంఘం నాయకులు శివరామిరెడ్డి, తిరుపతి రెడ్డి, కుందూరైతు సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. సమావేశంలో వరిరైతుల సమస్యలను చర్చించారు. క్వింటాళుకు రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతునుంచి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తామని రైతు సంఘాల నాయకులు తీర్మానించారు. నవంబరు1 లోపు డిమాండు చేసిన ధర ఇవ్వకపోతే ఉద్యమించనున్నట్లు బొజ్జాదశరథరామిరెడ్డి హెచ్చరించారు. కర్నూలు సోనా రకానికి బాసుమతి మాదిరి ప్రత్యేక పతిపత్తి కలుగజేయాలని నాయకులు తీర్మానించారు. దేశమంతా ఒకేజోన్ ప్రకటించాలని, రాష్ట్రంలోని గోదాముల్లో ఇక్కడ పండించిన ధాన్యాన్ని నిల్వచేయాలన్నారు.



మాట్లాడుతున్న వై.ఎన్.రెడ్డి

# ‘వరికి విరామం దురదృష్టకరం’

నంద్యాల రూరల్, న్యూస్‌లైన్: జిల్లా రైతులు వరికి విరామం ప్రకటించడం దురదృష్ట కరమని రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంట విరామం, మార్పిడి ప్రకటించడంపై స్థానిక శ్రీనివాస నగర్‌లోని కె.రామలింగారెడ్డి సీడ్ ప్రొడక్షన్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. బాసుమతి ధాన్యానికి ఎక్స్‌పోర్టు క్వాలిటీ ఇస్తున్నట్లుగానే సోనా మసూరికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించి క్వింటా ధాన్యాన్ని ₹ 2500తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రైతు సంఘం నాయకుడు కె.రామలింగారెడ్డి మాట్లాడుతూ మద్దతు ధర నిర్ణయించిన తర్వాత ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి నేరుగా ఎఫ్‌సీఐ కొనుగోలు



సమావేశంలో మాట్లాడుతున్న దశరథరామిరెడ్డి

చేసే ఏర్పాటు చేయాలన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి సమష్టి పోరాటం అవసరమని ఏపీ రైతు సంఘం నాయకులు రమేష్‌కుమార్, హనుమంతరెడ్డి, పత్తి ఉత్పత్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కంది ఉత్పత్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, వీరస్వామి, భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వరి ఉత్పత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి వైఎస్‌రెడ్డి, కిసాన్ మోర్చ కార్యదర్శి శివారెడ్డి, మహిళ రైతు రాయలసీమ వరి రైతు సంఘం అధ్యక్షురాలు జ్యోతిర్మయి, తదితరులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భీమవరం రామచంద్రారెడ్డి, నరసింహా, కృష్ణారెడ్డి, అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.